# ఇన్నాళ్ళ ఈ మూగ బాధ.. ఈనాటితో మాసిపోనీ

**చిత్రం: విచిత్ర జీవితం (1978)**

**పాడినవారు: S P బాలు**

**గీతరచయిత: దాశరథి**

**సంగీతం: చక్రవర్తి**

---

**పల్లవి:**

ఇన్నాళ్ళ ఈ మూగ బాధ.. ఈనాటితో మాసిపోనీ..
నీ నుదుట తిలకమ్ము దిద్ది.. నిత్యకళ్యాణిగా చూసుకోనీ!!

ఇన్నాళ్ళ ఈ మూగ బాధ.. ఈనాటితో మాసిపోనీ
నీ నుదుట తిలకమ్ము దిద్ది.. నిత్యకళ్యాణిగా చూసుకోనీ!!

**చరణం 1:**

ఎన్నేళ్ళు వేచింది మనసు?? కన్నీట కాగింది బ్రతుకు..
ఎన్నేళ్ళు వేచింది మనసూ.. కన్నీట కాగింది బ్రతుకు..
ఈనాటి ఏకాంత సమయం.. ఏ రేయి లేనంత మధురం!!

చెలియా.. ఈ మౌనవేళా.. నన్ను అలవోలె చెలరేగి పోనీ!!

ఇన్నాళ్ళ ఈ మూగ బాధ.. ఈనాటితో మాసిపోనీ
నీ నుదుట తిలకమ్ము దిద్ది.. నిత్యకళ్యాణిగా చూసుకోనీ॥

**చరణం 2:**

ఎవరైన ఏ వేళనైనా.. మన జాడ గమనించరాదు..
ఎవరైన ఏ వేళనైనా.. మన జాడ గమనించరాదు
జగమేలు పరమాత్ముడైనా.. మన జంట విడదీయరాదు॥

నీ కళ్ళలో నేను దాగి.. నిన్ను నా గుండెలో దాచుకోనీ॥

ఇన్నాళ్ళ ఈ మూగ బాధ.. ఈనాటితో మాసిపోనీ
నీ నుదుట తిలకమ్ము దిద్ది.. నిత్యకళ్యాణిగా చూసుకోనీ॥

**చరణం 3:**

కావాలి ఎన్నెన్నో కనులు.. నిన్ను కరువారగా చూసుకోగా..
కావాలి ఎన్నెన్నో కనులు.. నిన్ను కరువారగా చూసుకోగా..
కావాలి ఎంతెంతో కాలం.. తీపి కలలన్ని పండించుకోగా॥

రగిలే ఈ హాయిలోన.. నన్ను బ్రతుకంతా జీవించి పోనీ॥

ఇన్నాళ్ళ ఈ మూగ బాధ.. ఈనాటితో మాసిపోనీ
నీ నుదుట తిలకమ్ము దిద్ది.. నిత్యకళ్యాణిగా చూసుకోనీ॥
నిత్యకళ్యాణిగా చూసుకోనీ॥